# అశ్వారావుపేటలో "సైన్యం" పేరుతో హల్చల్



- మండల కేంద్రంగా కార్యకర్తల సమీకరణ
- వాహనాలపై పోస్టర్లతో తరలింపు
- పార్టీలో వర్గాలపై పెరుగుతున్న చర్చలు



**అశ్వారావుపేట, ఏప్రిల్ 20 రాజముద్ర న్యూస్:**

భారత రాష్ట్ర సమితి పార్టీలో "సైన్యం" పేరుతో కార్యకర్తల సమీకరణ అంశం అశ్వారావుపేట మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రధానంగా మండల కేంద్రం అశ్వారావుపేటలోనే సైన్యం పేరుతో కార్యకర్తలను సమీకరించి కార్యక్రమాలకు తరలించిన ఘటనలు హల్చల్ సృష్టించాయి. పార్టీ కార్యక్రమాల పేరుతో కార్లపై "సైన్యం" పేరుతో పోస్టర్లు అతికించి కార్యకర్తలను తరలించడం, ఆర్థిక సహాయం అందించి పెద్ద ఎత్తున సమీకరించడం వంటి చర్యలు జరిగినట్లు చర్చలు వినిపిస్తున్నాయి. ఈ విధానం వల్ల కార్యకర్తల మధ్య గందరగోళం పెరిగిందని, ఎవరి ఆధ్వర్యంలో ఏ సైన్యం అన్న అయోమయం నెలకొన్నట్లు సమాచారం. అధికారిక పార్టీ ఆదేశాలకు భిన్నంగా సొంత యజెండాలతో గుంపులు ఏర్పడుతున్నాయని, దీని వల్ల పార్టీలో వర్గాలు పెరుగుతున్నాయని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక వర్గం డబ్బు ఆధారంగా, మరో వర్గం సొంత నాయకత్వ ఆధారంగా ముందుకు సాగుతున్న పరిస్థితి కనిపిస్తోందని చర్చలు సాగుతున్నాయి. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో ఇలాంటి అంతర్గత విభజనలు పార్టీ ఐక్యతకు నష్టం కలిగించే అవకాశం ఉందని స్థానిక శ్రేణులు చెబుతున్నాయి. నియోజకవర్గ ఇన్చార్జి మార్గదర్శకతను పక్కన పెట్టి సొంత యజెండాలతో సైన్యాలు నడపడం సరికాదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలపై పార్టీ అధిష్టానం దృష్టి పెట్టి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని కార్యకర్తలు కోరుతున్నారు.

## సిద్ధాంతపు సాత్వక్ ను అభినందించిన ఎం.ఎల్.ఎ జారె ఆదినారాయణ



**అశ్వారావుపేట, ఏప్రిల్ 20 రాజముద్ర న్యూస్:**

కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే విజయాలు వెతుక్కుంటూ వస్తాయని తద్వారా ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చునని అశ్వారావుపేట యం.ఎల్.ఎ జారె దినారాయణ అన్నారు.అశ్వారావుపేట కు చెందిన ప్రముఖ సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు కుమారుడు సిద్ధాంతపు సాత్విక్ సాయికుమారాచార్యులు ఇంటర్ మొదటి సంవత్సరంలో 470 కి గాను 466 మార్కులు సాధించి తెలంగాణ స్టేట్ 4వ ర్యాంకు సాధించాడు.స్థానిక వి.కెడి.వి. కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. అశ్వారావుపేట హైస్కూల్ లో సోమవారం జరిగిన ఓ కార్యక్రమానికి సాత్విక్ ను పిలిపించి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాత్విక్ పట్టుదలతో చదివి విజయాన్ని సాధించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడని రెండవసంవత్సరంలో కూడా ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. సాత్విక్ సాధించిన విజయానికి చక్కని మార్గదర్శనం చేసిన కళాశాల అధ్యాపకులు అబినందనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం ఛైర్ పర్సన్ జూపల్లి శశికళ, మండల విద్యాధికారి ప్రసాదరావు, కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు హరిత, షాహీనా బేగం, కొండలరావు, వెంకటేశ్వర రావు, ఆత్మకమిటి ఛైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, ప్రమోద్ ,సిద్ధాంతపు శ్యాంకుమర్,తుమ్మా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి వేతనాలపై ధర్నా




- వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్
- ఉపాధి చట్టం రక్షించాలని పిలుపు
- ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన

**అశ్వారావుపేట, ఏప్రిల్ 20 రాజముద్ర న్యూస్:**

ఉపాధి హామీ వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రైతు సంఘం నాయకుడు పుల్లయ్య మాట్లాడుతూ ఉపాధి పనులకు సంబంధించిన వేతనాలు, మస్టర్లు విడుదల కాక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉపాధి చట్టాన్ని బలోపేతం చేయాలని, పనిదినాలు, వేతనాలు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో సోడెం ప్రసాదు, మడకం నాగేశ్వరావు, మాడి నాగేశ్వరావు, మడకం రాజబాబు, మడకం సత్యవతి, కాక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల ధర్నా

- మూడు నెలల బకాయిలపై ఆందోళన
- వెంటనే చెల్లించాలని డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 19(రాజముద్ర న్యూస్):

- కార్యాలయం వద్ద నిరసన

**సత్తుపల్లి, ఏప్రిల్ 20 రాజముద్ర న్యూస్:**

ఉపాధి కూలీలకు మూడు నెలలుగా బిల్లులు రాక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని కూలీలు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయని నాయకులు ఆరోపించారు. కార్యక్రమంలో మెరుగు సత్యనారాయణ, జాజిరి శ్రీనివాస్ రావు, కువ్వారపు లక్ష్మణరావు, జాజిరి జ్యోతి, కందే సత్యం, తడికమల్ల రామకృష్ణ, బెజవాడ లక్ష్మీనారాయణ, గద్దల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## రైతు మహాసభలకు పిలుపు

- ప్రారంభ సభ విజయవంతం చేయాలని పిలుపు
- కొబ్బరి కార్యాలయం ఏర్పాటు తీర్మానం
- వ్యవసాయ సమస్యలపై చర్చ




**అశ్వారావుపేట, ఏప్రిల్ 20 రాజముద్ర న్యూస్:**

ఈ నెల 23 నుంచి 25 వరకు కొత్తగూడెంలో జరిగే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం అశ్వారావుపేటలో మాట్లాడారు.23న ప్రారంభ సభకు పెద్ద సంఖ్యలో రైతులు హాజరుకావాలని కోరారు. రైతు సమస్యలపై పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ మహాసభల్లో అశ్వారావుపేటలో కొబ్బరి ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు తీర్మానం చేయనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో అన్నవరపు కనకయ్య, కొక్కెరపాటి పుల్లయ్య, సోడెం ప్రసాద్ పాల్గొన్నారు.

# కలికలు పుస్తక ఆవిష్కరణ – అంకితోత్సవం

- విద్యార్థి కవిత్వానికి ప్రోత్సాహం
- సాహిత్యంతో భవిష్యత్ నిర్మాణం
- విద్యాభివృద్ధిపై ప్రత్యేక హామీలు

**అశ్వారావుపేట, ఏప్రిల్ 20 రాజముద్ర న్యూస్:**



ప్రముఖ సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు సంపాదకత్వంలో వెలువడిన విద్యార్థుల కవిత్వ సంకలనం "కలికలు" పుస్తకాన్ని స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ ఆవిష్కరించారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి పి. ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన సభలో ఈ కార్యక్రమం నిర్వహించారు.పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులలో సాహిత్య విత్తులు నాటడం, కవితలు రాయించడం, కథలు రూపొందించి పుస్తకంగా తీసుకురావడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ తరం పిల్లలు మొబైల్ వినియోగంలో ఎక్కువ సమయం గడపకుండా సాహిత్య వైపు మళ్లించడం సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. బాలసాహిత్య అభివృద్ధి అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. అశ్వారావుపేటలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. పుస్తక సంపాదకులు ప్రభాకరాచార్యులు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు, ప్రజల సమక్షంలో ఎమ్మెల్యేకు పుస్తకాన్ని అంకితం చేశారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ జూపల్లి శశికళ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. చిన్న వయస్సులోనే రచనా శక్తిని పెంపొందించడం ద్వారా భవిష్యత్ నాయకత్వం తయారవుతుందని, "కలికలు" వంటి పుస్తకాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. అనంతరం మండల విద్యాధికారి ప్రసాదరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు హరిత మాట్లాడుతూ ఎమ్మెల్యే బాధ్యత స్వీకరించినప్పటి నుండి నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి నిరంతర కృషి జరుగుతోందని, సమస్యలపై వెంటనే స్పందిస్తున్నారని తెలిపారు. ఇటీవల నిర్వహించిన శతాధిక బాలకవి సమ్మేళనం కార్యక్రమం తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు కావడంతో సంస్థ నుండి వచ్చిన ధృవీకరణ పత్రం, జ్ఞాపికను మండల విద్యాధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, కోలా లక్ష్మీనారాయణ, నండ్రు రమేష్, చిన్నంశెట్టి సత్యనారాయణ, తుమ్మా రాంబాబు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు పుట్టినరోజు వేడుక




- కేక్ కట్‌తో ఆనందం
- నాయకుల శుభాకాంక్షలు
- మంచి పాలన కోరుతూ ఆకాంక్షలు

**బోనకల్, ఏప్రిల్ 21 రాజముద్ర న్యూస్:**

నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మంచి పాలన అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సోలార్ కార్యాలయం ప్రారంభం




- యుగంధర్ చేతుల మీదుగా ప్రారంభం
- సబ్సిడీపై అవగాహన
- విద్యుత్ ఖర్చు తగ్గింపు లక్ష్యం

**ఖమ్మం, ఏప్రిల్ 20 రాజముద్ర న్యూస్:**

తుమ్మల యుగేందర్ జే.కే.యం సోలార్ కార్యాలయాన్ని ప్రారంభించారు. సోలార్ ద్వారా విద్యుత్ ఖర్చు తగ్గించుకోవచ్చని తెలిపారు. సంస్థ అధినేత మెర్సీ ఏంజెల్ జె.కె మహేష్ సబ్సిడీతో సోలార్ ఏర్పాటు చేసి ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో చంద్రబాబు జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి, ఏప్రిల్ 20 రాజముద్ర న్యూస్:**

సత్తుపల్లి పట్టణంలో తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వినుకొండ రమేష్ ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పార్టీ నేతలు, కార్యకర్తలు కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## వేసవి సెలవులను సద్వినియోగం చేయండి



- భవిష్యత్తు అవసరాల కనుగుంగా మార్పులు
- తల్లిదండ్రులకు, విద్యార్థులకు సూచనలు

**సత్తుపల్లి, ఏప్రిల్ 20 రాజముద్ర న్యూస్:**

సత్తుపల్లిలోని విశ్వశాంతి విద్యాలయంలో విద్యా సంవత్సరం ముగిసిన సందర్భంగా విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు మరియు ఫైనల్ పరీక్షల సమాధాన పత్రాలను సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు హాజరై, తమ పిల్లల విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులతో చర్చించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు , సత్యనారాయణ, ఉపాధ్యాయులు మాట్లాడుతూ, వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కాలానుగుంగా విద్యావిధానంలో అనేక మార్పులు వస్తున్నాయని అన్నారు . భవిష్యత్తు అవసరాలకనుగుంగా ఈ విధానంలో మార్పులు చేస్తున్నట్లు తెలిపారు.గణితం, తెలుగు, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, ఏ ఐ టెక్నాలజీ వంటి ప్రధాన అంశాల్లో పటిష్టమైన పునాది ఏర్పర్చుకోవాలని తెలిపారు.వేసవి శిక్షణలో భాగంగా ఈ కోర్సులు విశ్వశాంతి లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మొబైల్ ఫోన్ వినియోగాన్ని పరిమితం చేయాలి.

**వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి**

విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, తమ చదువుపై దృష్టి పెట్టి, రాబోయే విద్యా సంవత్సరానికి సిద్ధంగా ఉండాలని ప్రిన్సిపల్ సూచించారు.

